నంబర్ అండ్ లెటర్ అనాలజీ

మనం ఇంతకుముందు వర్డ్ అనాలజీ గురించి చర్చించుకున్నాం. ఈ పాఠ్యాంశంలో ఆల్ఫాబెట్ అనాలజీ, నెంబర్ అనాలజీల గురించి నేర్చుకుందాం. ఇవి గ్రూప్ 1 మెయిన్స్‌లోనూ, గ్రూప్ 2 జనరల్ స్టడీస్‌లోనూ తప్పకుండా వస్తున్న అంశాలు.

అల్ఫాబెట్ అనాలజీ

ఈ విభాగంలో వచ్చే ప్రశ్నలు వేగంగా చేయాలంటే ఇంగ్లిష్ ఆల్ఫాబెట్ పై మంచి పట్టు సాధించాలి. ఈ కింది అంశాలపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలి.

- A నుంచి Z వరకు; Z నుంచి A వరకు వేగంగా చదవగలగాలి.
- A నుంచి Z వరకు వాటి స్థాన విలువలు (Position numbers) అంటే A-1, B-2, C-3, ... X-24, Y-25, Z-26 అని వెంటనే చెప్పగలగాలి.
- Z నుంచి A వరకు వాటి తిరోగమన స్థాన విలువలు (Position numbers in reverse order) అంటే Z-1, Y-2, X-3, ...C-24, B-25, A-26 అని వేగంగా చెప్పగలగాలి.
- ఇంగ్లిష్‌లో అచ్చులు (Vowels) A, E, I, O, Uలు నేర్చుకోవాలి.

ఇంగ్లిషు అక్షరాల స్థాన విలువలు సులభంగా నేర్చుకోవడం, గుర్తుంచుకోవడం గురించి లెటర్ సిరీస్ ఆర్టికల్‌లో ఉన్నాయి. ఆల్ఫాబెట్ అనాలజీలో ముందుగా ఒక జత అక్షరాల సమూహం ఇస్తారు. వాటి మధ్య ఉన్న సంబంధాన్ని కనుక్కొని, అదే సంబంధంతో ఉన్న మరో జత అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి.

కొన్ని ఉదాహరణలు

1) ABC : GHI : : MNO : _____

a) RST b) STU

c) TUV d) UVW

సమాధానం (b)

మొదటి గ్రూపు ABCలోని ప్రతి అక్షరం 6 స్థానాలు ముందుకు జరిగాయి.

A స్థానవిలువ 1; 1 + 6 = 7 = G

B స్థానవిలువ 2; 2 + 6 = 8 = H

C స్థానవిలువ 3; 3 + 6 = 9 = I

అదేవిధంగా MNOలోని ప్రతి అక్షరం 6 స్థానాలు ముందుకు జరగాలి.

M స్థానవిలువ 13; 13 + 6 = 19 = S

N స్థానవిలువ 14; 14 + 6 = 20 = T

O స్థానవిలువ 15; 15 + 6 = 21 = U

కావున సమాధానం STU

2) ACE : DFH : : PRT : _____

a) SUWb) VXZ

c) RTV d) UWY

సమాధానం (a)

మొదటి గ్రూపులోని ప్రతి అక్షరం 3 స్థానాలు ముందుకు జరిగాయి.

అదేవిధంగా PRTలో

P స్థానవిలువ 16, 16 + 3 = 19 = S

R స్థానవిలువ 18, 18 + 3 = 21 = U

T స్థానవిలువ 20, 20 + 3 = 23 = W

కావున సమాధానం SUW

3) RAT : QSZBSU : : HOT : _____

a) GIMNSUb) GINPRS

c) GINPSU d) GNIPUS

సమాధానం (c)

మొదటి గ్రూపు RAT పదంలోని ప్రతి అక్షరానికి బదులుగా దాని ముందు అక్షరం, తర్వాత అక్షరం రాశారు. Rను QSగా, Aను ZBగా, Tను SUగా రాశారు.

అదేవిధంగా HOT లోని Hను దాని ముందు అక్షరం G, తర్వాత అక్షరం Iగా అంటే Hను GIగా, Oను NPగా, Tను SUగా రాయాలి.

కావున సమాధానం GINPSU అవుతుంది.

4) AdE : aDe : : BeF : _____

a) BEF b) bEF

c) BEf d) bEf

సమాధానం (d)

మొదటి గ్రూపు AdE లోని పెద్ద అక్షరాలను చిన్న అక్షరాలుగా, చిన్న అక్షరాలను పెద్ద అక్షరాలుగా రాశారు.

అదేవిధంగా BeFను bEfగా రాయవచ్చు.

5) NPRT : MKIG : : _____ : _____

a) ACEG : ZXVT b) ACEG : ZWVT

c) ACFG : ZXVT d) ADEG : ZXVT

సమాధానం (a)

మొదటి గ్రూపు NPRT లోని ప్రతి అక్షరాన్ని తిరోగమన స్థానవిలువ ప్రకారం, ఆ అక్షరాన్ని రాశారు.

N స్థానవిలువ 14; తిరోగమన స్థానవిలువ
27 – 4 = 13

13వ అక్షరం M

P స్థానవిలువ 16; తిరోగమన స్థానవిలువ
27 – 16 = 11

11వ అక్షరం K

R స్థానవిలువ 18; తిరోగమన స్థానవిలువ
27 – 18 = 9

9వ అక్షరం I

T స్థానవిలువ 20; తిరోగమన స్థానవిలువ
27 – 20 = 7

7వ అక్షరం G

కావున NPRTను MKIGగా రాశారు.

అదేవిధంగా ACEGలో

A స్థానవిలువ 1; తిరోగమన స్థానవిలువ
27 – 1 = 26

26వ అక్షరం Z

C స్థానవిలువ 3; తిరోగమన స్థానవిలువ
27 – 3 = 24

24వ అక్షరం X

E స్థానవిలువ 5; తిరోగమన స్థానవిలువ
27 – 5 = 22

22వ అక్షరం V

G స్థానవిలువ 7; తిరోగమన స్థానవిలువ
27 – 7 = 20

20వ అక్షరం T

కావున సమాధానం ACEG : ZXVT అవుతుంది.

Note :

A నుంచి Z వరకు వాటి స్థానవిలువలు A-1, ...Z-26 అని నేర్చుకుంటే చాలు. తిరోగమన స్థానవిలువలు Z-1, ... A-26 అని నేర్చుకోవల్సిన అవసరం లేదు.

కాని తిరోగమన స్థానవిలువలు కావాలంటే 27 నుంచి ఆ అక్షరం అసలు స్థానవిలువను తీసివేస్తే వస్తుంది.

ఉదా :

A స్థానవిలువ 1, తిరోగమన స్థానవిలువ

27 – 1 = 26 అవుతుంది.

M స్థానవిలువ 13, తిరోగమన స్థానవిలువ

27 – 13 = 14 అవుతుంది.

T స్థానవిలువ 20, తిరోగమన స్థానవిలువ

27 – 20 = 7 అవుతుంది.

6) MNO : NPR : : _____ : _____

a) RST : SUW b) RST : SUV

c) RST : STU d) RST : TVX

సమాధానం (a)

మొదటి గ్రూపు MNOలో మొదటి అక్షరం ఒక స్థానం, రెండవ అక్షరం రెండు స్థానాలు, మూడవ అక్షరం మూడు స్థానాలు ముందుకు జరిగాయి.

M + 1 = 14 = N

N + 2 = 16 = P

O + 3 = 18 = R

అదేవిధంగా

RSTలో

R + 1 = 19 = S

S + 2 = 21 = U

T + 3 = 23 = W

కావున సమాధానం RST : SUW అవుతుంది.

7) IJK : KHM : : PQR : _____

a) ROT b) ROP

c) RST d) RTV

సమాధానం (a)

మొదటి గ్రూపు IJKలో మొదటి అక్షరం రెండు స్థానాలు, రెండో అక్షరం రెండు స్థానాలు వెనకకు, మూడో అక్షరం రెండు స్థానాలు ముందుకు

జరిగాయి.

I + 2 = 11 = K

J – 2 = 8 = H

K + 2 = 13 = M

అదేవిధంగా

P + 2 = 18 = R

Q – 2 = 15 = O

R + 2 = 20 = T

కావున సమాధానం ROT అవుతుంది.

8) EGIK : FILO : : FHJL : _____

a) GMJP b) GJMP

c) JGMP d) JGPM

సమాధానం (b)

మొదటి గ్రూపు EGIKలో మొదటి అక్షరం ఒక స్థానం, రెండో అక్షరం రెండు స్థానాలు, మూడో అక్షరం మూడు స్థానాలు, నాల్గో అక్షరం నాలుగు

స్థానాలు ముందుకు జరిగాయి.

అదేవిధంగా FHJLలో

F + 1 = 7 = G

H + 2 = 10 = J

J + 3 = 13 = M

L + 4 = 16 = P

కావున సమాధానం GJMP అవుతుంది.

9) LMNO : ONML : : PQRS : _____

a) QPSR b) RQPS

c) SRPQ d) SRQP

సమాధానం (d)

మొదటి గ్రూపులోని అక్షరాలను వెనక నుంచి రాశారు.LMNOను వెనక నుంచి అనగా ONMLగా రాశారు.అదేవిధంగాPQRSనుSRQPగా రాయవచ్చు.